**STATE CONTROL ROOM**
**DIRECTOR OFHEALTH AND FAMILY WELFARE**
**ANDHRA PRADESH**
**Email:**controlroom.dhap@gmail.com

---

# Media Bulletin No.7

Date: 09/02/2020

ప్రపంచ ఆరోగ్య సంస్థ ( WHO) ఇటీవల చైనాలో ప్రారంభమై 24 దేశాలను ప్రభావితం చేస్తున్న నోవెల్ కరోనా వైరస్ ( 2019-nCoV) అంటువ్యాధిని అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది.ఈ సందర్భంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఈ వ్యాధికి వ్యతిరేకంగా పరీవీక్షణ మరియు నియంత్రణ చర్యలను బలపరిచింది. ఈ రోజు వరకు , కరోనా ప్రభావిత దేశాల నుండి వచ్చిన 123 మంది ప్రయాణికులను పరిశీలనలో ఉంచడం జరిగింది . వీరిలో 121 మంది ఇంటిలోనే వైద్య పరిశీలనలో ఉన్నారు, మరియు ఇద్దరు (2) 28 రోజుల పరిశీలన కాలాన్ని పూర్తి చేసుకుని ఉన్నారు. వీరిలో 6 మంది నుండి సేంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది. అన్నీ Negative గా నిర్ధారణ అయ్యాయి. రాష్ట్రంలో 24x7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ప్రతి జిల్లాలో ని బోధన మరియు జిల్లా ఆసుపత్రులలో ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రస్తుత నోవెల్ కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో , రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య సలహాలకు కట్టుబడి ఉండాలని సాధారణ ప్రజలకు సూచించారు. తుమ్ము / దగ్గు వచ్చినప్పుడు రుమాలు / టిష్యూ పేపర్ లేదా మోచేయిని ఉపయోగించి ముక్కు మరియు నోటిని కప్పుకోవడం ద్వారా జాగ్రత్త వహించాలి. సబ్బు మరియు నీటితో తరచుగా చే తులను కడగడం చే యాలి.కరోనా ప్రభావిత దేశాల నుండి వచ్చిన వారు,వారికి రోగలక్షణాలు ఉన్నా లేకపోయినా,భారతదేశానికి వచ్చిన రోజు నుండి 28 రోజులు ఖచ్చితంగా ఇంటిలోనే వైద్య పరిశీలనలో ఉండాలి. ఇతర కుటుంబ సభ్యులతో కలువరాదు. సందర్శకులను అనుమతించరాదు. బహిరంగ ప్రదేశములలో సంచరించరాదు. జలుబు , దగ్గు , జ్వరము , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వగైరా రోగలక్షణాలు కనపడితే ,వెంటనే ఒక మాస్క్ ధరించి ,దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి లేదా 24X7 కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయాలి.

| District | Number of Passengers from affected countries under observation as on today | Number of Asymptomatic Passengers under home isolation as on today | Number of Asymptomatic Passengers completed 28 days observation period | Number of symptomatic passengers hospitalised as on today | No. of symptomatic passengers hospitalised today |
|---|---|---|---|---|---|
| Srikakulam | 1 | 1 | 0 | 0 | 0 |
| Vizianagaram | 8 | 8 | 0 | 0 | 0 |
| Visakhapatnam | 60 | 60 | 0 | 0 | 0 |
| East Godavari | 15 | 15 | 0 | 0 | 0 |
| West Godavari | 15 | 15 | 0 | 0 | 0 |
| Krishna | 2 | 2 | 0 | 0 | 0 |
| Prakasam | 4 | 4 | 0 | 0 | 0 |
| SPSR Nellore | 1 | 1 | 0 | 0 | 0 |
| Chittoor | 3 | 3 | 1 | 0 | 0 |
| YSR Kadapa | 1 | 1 | 1 | 0 | 0 |
| Anantapur | 9 | 9 | 0 | 0 | 0 |
| Kurnool | 2 | 2 | 0 | 0 | 0 |
| **Total** | **121** | **121** | **2** | **0** | **0** |

**State Nodal Officer**